01ATP13_01ATP13.qxd 13-03-2023 PM 11:15 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 14 మార్చి 2023 పేజీలు : 04

కనుల పండువగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని

బ్రహ్మరథోత్సవం

- గోవింద నామస్మరణతో మారుమోగిన తిరుమాడవీధులు
- శ్రీదేవి, భూదేవి సమేతుడైన నారసింహుని తిరుణాలకు తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు
- ఆద్యాంతం నారసింహుని సేవలో తరించిన భక్తులు

కదిరి టౌన్, మార్చి 13, ప్రభాతవార్త :

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం(తేరు) సోమవారం ఆఖిలాండ లోకాలు దద్దరిల్లేలా బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభోగంగా భక్తులకు కన్నుల పండుగగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత ముఖ్యఘట్టమైన బ్రహ్మరథోత్సవం సోమవారం అత్యంత శాస్త్రోక్తంగా ప్రధాన అర్చకులు, రుత్విక్కులు రథానికి ఉదయం ఖాద్రీశునికి నిత్యకైంకర్యములతో పాటు తిరువీధుల ఉత్సవం, రథారోహణ ం గావించారు. తేరు వద్ద పుణ్యాహవాచనం, బలిహరణ, మహాకుంభహారతి, శ్రీవారి ఆరాధన, అక్షతోహరణం, యువరాతోరణం జరిపి తదుపరి రథచలనం గావించి ప్రారంభించారు. ఆనవాయితీగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తేరు మోకును లాగి ప్రారంభించారు. ఆయన రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అశేష భక్తులతో పాటు ఆయన తేరు మోకును లాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఏ యేడు కూడా లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు ఆనవాయితీ ప్రకారం ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ యేడు ఆలక పాలకమండలి చైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణ, పాలకమండలి సభ్యుల సహకారంతో విశేషంగా ఉత్సవాలు నిర్వహించామన్నారు. తెలంగాణ, ఏపితో పాటు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆశేష జన భక్తులు బ్రహ్మోత్సవాలకు విచ్చేశారని వారందరికి లక్ష్మీనరసింహస్వామి కరుణా కటాక్షాలు ఉండాలని అలాగే కదిరి ప్రాంతమంతా సస్యశామలంగా, పాడిపంటలతో రైతులు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని మొక్కుకున్నారన్నారు. అనంతరం తేరు మోకును లక్షలాది మంది భక్తులు తీసుకోగా మూర్తిపల్లి, కుటాగుళ్ల, బేరిపల్లి, నాగిరెడ్డిపల్లికి చెందిన నరసింహస్వామి కాపులైన యువకులు తెడ్లు, కట్లు వేసి రథగమనానికి దిశానిర్దేశం చేశారు. ఉదయం 7.45 గంటలకు తేరును తూర్పు రాజగోపురం నుండి శ్రీదేవి, భూదేవి సమేతుడై ఆశీనులైన నారసింహున్ని ఆవలకు తీసుకువచ్చారు. అక్కడ నుండి తిరుమాడ వీధుల గుండా దక్షిణ రాజగోపురం, పడమర గాజగోపురం, ఉత్తరరాజగోపురం దిశగా లక్షలాది మంది భక్తులు గోవింద నామస్మరణల మధ్య ఆద్యంతం, ఆశాంతం అడుగడుగా అఖిలాండకోటి బ్రహ్మాండనాయకునికి నీరాజనాలు పట్టి రథాన్ని ముందుకు లాకు ్గంటూ వెళ్లారు. ఎక్కడ చూసినా మహిళా భక్తులు, నరసింహస్వామి భక్తులు దవణం మిరియాలు చల్లి తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే గుమ్మడికాయలు రథచక్రాల కిందకు తొక్కించి మొక్కుబడి తీర్చుకున్నారు. తిరుమాడ వీధుల్లో ఎక్కడా బ్రహ్మరథోత్సవం రథచక్రాలు ఒకింత కూడా మొండికి వేయకుండా ఆకాశమే హద్దుగా ముందుకు సాగింది. రథగమనానికి తమ బాధ్యతగా మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారధి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డిలు మోకులు, తెడ్లు వేసే భక్తులకు ఎప్పటికప్పుడు ఉత్సాహపరస్తూ చైతన్యం కలిగిస్తూ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ప్రమాదాలకు ఏమాత్రం తావు ఇవ్వకుండా తేరును ప్రశాంతంగా గమ్యస్థానానికి చేర్చారు. మధ్యాహ్నం 1.26 గంటల సమయంలో తేరు యధాస్థానానికి చేరుకుంది. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా కట్టుదిట్టమైన చర్యలను డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష, ఖాద్రీ రక్షక్ దళ్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం, మజ్జిగ, మంచి నీరు భక్తులకు సరఫరా చేశారు.

పోటెత్తిన పట్టభద్రులు..

- ఘననీయంగా పెరిగిన ఓటింగ్ శాతం - బారులు తీరి ఓట్లు వేసిన ఓటర్లు
- ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ - ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఓటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత

ఓటింగ్‌లో ఎంపి తలారి రంగయ్య దంపతులు

పోలింగ్‌బూత్‌ను పరిశీలించడా నికి వెళ్తున్న పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజు

బారులు తీరిన ఓటర్లు

అనంతపురం సిటీ, మార్చి 13 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల ప్రక్రియలో పెద్ద ఎత్తున ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారంఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రేశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పెద్దఎత్తున పట్టభద్రులు, ఉపాధ్యాయులు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తే.. అనంతపురం జిల్లా పట్టభద్రులు 76.29 శాతం, ఉపాధ్యాయులు 91.84 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తే పట్టభద్రుల స్థానానికి కడప జిల్లాలో 60.89, అన్నమయ్య జిల్లాలో 68.31, సత్యసాయి జిల్లాలో 75.31 శాతం, కర్నూలు జిల్లాలో 59.37శాతం, నంద్యాల జిల్లాలో 70.90శాతం ఓటింగ్ నమోదైంది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కడప జిల్లాలో 85.24 శాతం, అన్నమయ్య జల్లాలో 93.36 శాతం, సత్యసాయి జిల్లా 92.71 శాతం, కన్నూలు జిల్లాలో 90.26శాతం, నంద్యాల జిల్లాలో 93.63 శాతం ఓటింగ్ ప్రక్రియ నమోదైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ పట్టభద్రులతోపాటు ఉపాధ్యాయులు, పలువురు ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతపురం నగరంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పాలర్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు తమ ఓటు హక్కును వనియోగించుకోగా, ఆయా నియోజకవర్గ పరిధిల్లో ఎమ్మెల్యేలతోపాటు ప్రతిపక్ష పార్టీల నేతలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ఓటింగ్ ప్రక్రియను బరిలో ఉన్న అభ్యర్థులతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష పార్టీల నేతలు పర్యవేక్షించారు. ఓటింగ్ ప్రక్రియ తమకు అనుకూలంగా ఉందా లేదా అంటూ పోలింగ్ బూతుల వద్ద ప్రజా ప్రతినిధులు, నేతలు ఆరా తీశారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ఆయా జిల్లాల ఎన్నికల అధికారులతోపాటు జిల్లా ఎస్పీలు నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. చిన్న చిన్న సమస్యలు మినహా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఓటింగ్ ప్రక్రియ ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకుంటున్నారు. కాగా పెద్ద ఎత్తున జరిగిన ఓటింగ్ ప్రక్రియ అధికార పార్టీకి అనుకూలమా, ప్రతిపక్ష పార్టీలకు అనుకూలమా అన్నది 16న నిర్వహించే కౌంటింగ్‌లో తేలనుంది.

నేతలతో ఓటింగ్ ప్రక్రియను తెలుసుకుంటున్న వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

చంటి బిడ్డతో ఓటింగ్‌కు హాజరైన దంపతులు

ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

వార్ వన్‌సైడ్..

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిదే విజయం
- దొంగ ఓట్లు ఆరోపణ చంద్రబాబు చేతకాని తనం
- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ అభ్యర్థి వెననపూస రవీంద్రరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

పెనుకొండ, మార్చి 13 ప్రభాతవార్త

పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా దే విజయమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలన నిమిత్తం వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో వారు విలేఖరులతో మాట్లాడారు. పెనుకొండ నియోజక వర్గంలోని మండలాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించగా ఓటర్లు తమ ఓటు హక్కును, వినియోగించుకోవడానికి ఎంతో ఆసక్తి కనబర్చడం విశేషమన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లో పట్టభద్రులు, టీచరు ఓటర్లు తమ ఓటు హక్కు వనియోగించుకోవడానికి క్యూల్లో నిలచి వున్నారన్నారు. ఒకేసారి లక్షా ముప్పై ఐదువేల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగనన్న చేస్తున్న మంచిని గుర్తించిన టీచర్లు, పట్టభద్రులు సంతోషంగా ఓటు వేయడానికి ముందుకు వచ్చారన్నారు. నేడు టీడీపీ నాయకులు, చంద్రబాబు దొంగ ఓట్లు అని గగ్గోలు పెడుతున్నాడని, 40 ఏళ్లు ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబుకు ఓట్లు ఎప్పుడు చేర్చారు. తొలగింపుల ప్రక్రియ ఎప్పుడు జరిగింది అన్న విషయాలు తెలియవా అని ప్రశ్నించారు. వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. వార్ వన్స్ అని 5 ఎమ్మెమల్సీ స్థానాలు తప్పక గెలుస్తామన్నారు. టీడీపీ 4 రజుల ముందే తన జెండాను పీకేసిందని ఆయన ఎద్దేవా చేశారు. టీడీపీ, సీపీఐ, సీపీఎం నాలుగు గోడల మధ్య చర్చలు విఫలం కావడంతో దొంగ ఓట్ల చర్చ ముందు తీసుకువచ్చారన్నారు. 3 లక్షల 90 వేల ఓట్లు మేధావి వర్గం ఓట్లు నమోదైతే ఎక్కడా దొంగ ఓట్లను గుర్తించలేక పోయారన్నారు. లిటిగెంట్‌లో ఆరితేరిన చంద్రబాబు ఈ విషయంలో హైకోర్టుకు ఎందుకు వెళ్లలేకపోయారన్నారు. ఓటమిని అంగీకరిస్తూ ఓటర్లను అవమానించే విధంగా మాట్లాడటం తగదన్నారు. అఖండ మెజార్టీతో రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సిపి ఎ మ్మెల్సీ అబ్యర్థులందరూ గెలవడం తథ్యమని పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి మండల, టౌన్ కన్వీనర్లు నాగలూరుబాబు, బోయనరసింహా, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, జడ్పిటిసి శ్రీరాములు, వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, తయూబ్, సద్దాం, భాస్కర్‌నాయక్, నాయకులు జయశంకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పొగాకు రామచంద్ర, మునిమడుగు శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రామాంజి, సర్పంచులు నాగమూర్తి, నాగరాజు, నాగరత్నమ్మ, కోఆప్షన్ మెంబర్లు వెంకటరామిరెడ్డి, నేమత్, ముహీబా, రామాంజినేయులు, శేషాద్రి, నాయకులు గణేష్, యాసిన్, ఫరీద్, బోయబాబు, మారుతి, పాదయాత్ర నటేష్, మాజీ కన్వీనర్ వెకటరాముడు, కిరణ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

జిల్లాలో పట్టభద్రులు 70.70%
ఉపాధ్యాయులు 92.71% పోలింగ్ నమోదు

- క్యూలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓలు

ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలో నిలబడ్డ జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిటౌన్, మార్చి 13, ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ శాసన మండలి పట్టభద్రుల, ఉపాధ్యాయుల స్థానాలకు జరిగిన ఎన్నికలలో పట్టభద్రులు 70.70% మంది, ఉపాధ్యాయులు 92.71% మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పుట్టపర్తి పట్టణంలోని శివాలయం వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ అందరితో పాటు క్యూలో వెళ్ళి ఓటు వేయడం విశేషం. అలాగే పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పుట్టపర్తిలో ఉదయం ఓటింగ్ మందకోడిగా సాగినా మధ్యాహ్నం 12 గంటల తరువాత పుంజుకుంది. జిల్లా వ్యాప్తంగా 43,310మంది పట్టభద్రులైన ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 3349 మంది ఓటర్లు ఉన్నారు. ఉదయం 10 గంటలకు పట్టభద్రుల ఓట్లు జిల్లా వ్యాప్తంగా 4,915 మంది అనగా 11.34 శాతం, ఉపాధ్యాయుల ఓట్లు 639 మంది వినియోగించుకొని 19.09%గా పోలైంది. మధ్యాహ్నం 12 గంటలకు పట్టభద్రులు 32.13 శాతం, ఉపధ్యాయులు 53.46 శాతం, ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 02:00 గంటలకు పట్టభద్రులు 52.19 శాతం, ఉపధ్యాయులు 76.88 వాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 04 గంటలకు పట్టభద్రులు 70.70 శాతం, ఉపాధ్యాయులు 92.71 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తిలో మొదటి పోలింగ్ బూత్ 77.88%, రెండవ పోలింగ్ ఊత్ 75.33% పట్టభద్రులు, మూడవ పోలింగ్ బూత్‌లో 87.50% ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బుక్కపట్నంలో 74.78% పట్టభద్రులు, 83.58 శాతం ఉపాధ్యాయులు, కొత్తచెరువులో పట్టభద్రులకు రెండు పోలింగ్ స్టేషన్‌లు ఉండగా, మొదటి పోలింగ్ బూత్‌లో 83.23%, రెండవ పోలింగ్ బూత్‌లో 73.89%, మూడవ ఉపాధ్యాయుల పోలింగ్ బూత్‌లో 95%, నల్లమాడ మండలంలో పట్టభద్రులు 76.33 శాతం, ఉపాధ్యాయులు 90.12%, ఓడిసిలో 74.02 % పట్టభద్రులు, 94.33% ఉపాధ్యాయులు, అమడగూరు మండలంలో 72.93% పట్టభద్రులు, 96.42శాతం ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఓటు హక్క వినియోగిం చుకుంటున్న దృశ్యం

కుందుర్పి, మార్చి 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఎంపిపి స్కూల్‌లో ఏర్పాటు చేసిన 198వ పోలింగ్ బూత్‌లో పోలింగ్ సజావుగా జరిగింది. పోలింగ్‌ఉదయం 8 గంటల నుంచిసాయం త్రం 4 గంటల వరకు జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ మొత్తం ఓట్లు 1050కిగాను 825 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 625 మంది పురుషులు, 171 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ 78.72 శాతంగా నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొత్తం ఓట్లు 33కుగాను 32 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 24 మంది పురుషులు, 8 మందిస్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 94.11 శాతం నమోదైందని కుందుర్పిమండల తహశ్శిల్దారు తెలియజేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఓటు కోసం బారులు తీరిన జనం

బ్రహ్మసముద్రం, మార్చి 13 ప్రభాత వార్త : మండల కేంద్రంలోని ప్రాథ మిక పాఠశాలలో నిర్వహించిన ఎంఎల్ సి పట్టభద్రుల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల ఓటింగ్ పురుషులు 430, స్త్రీలు 117 మంది ఓటు హక్కు నిర్వహించుకున్నారు. మొత్తం 547 మంది తమ ఓటు హక్కును వినియోగించారు. 84.28 శాతం అదే విధంగా ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రం 83 నందు 17 మందికి గాను 14 మంది పురుషులు 01 మహిళ మొత్తం 15 పోల్ అయ్యాయి. 88.23 శయం పోల్ అయినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (తహశీల్దారు) బాలకిషన్ తెలియజేశారు. మొత్తం మీద మీద ఎన్నికలు ప్రశాంతంగా ముగిశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బ్రహ్మ సముద్రం యస్ఐ పరుశురాములు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా పట్టభద్రుల ఓటర్ల సంఖ్య వివరాలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు పోలింగ్ 3085 (48.76) శాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. బాతులవారీగా చూస్తే.. 955 ఓటర్లకు గాను 397 పోలయ్యాయి. బ్రహ్మసముద్రం 649కిగాను 350, కుందుర్పి 1048కిగాను 470, కళ్యాణదుర్గం రూరల్, మున్సిపాలిటీ 2930కిగాను 1449 పోలయ్యాయి.

ఆర్డిటి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహిళా దినోత్సవ వేడుకల నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి, మార్చి 13 ప్రభాతవార్త : మండల క్లస్టర్ పరిధిలోని జంబుల గుంపల గ్రామంలో ఆర్‌డిటి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని సోమవారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఊరు మొత్తం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మహిళలకు క్రీడా పోటీలను, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఎకాలజీ కోఆర్డినేటర్ హనుమంతరాయుడు, ఏటియల్ జయచంద్రరెడ్డి, సిఓ మలోబన్న, క్లస్టర్ సంఘం ఉపాధ్యాయులు హాజరపడం జరిగింది.

ప్రశాంతగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఓటు హక్కును వినియోగంచుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

శెట్టూరు, మార్చి 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో సోమవారం సజావుగా ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసింది. ఈ నేపథ్యంలో గ్రాడ్యు యేట్లు 744 మంది ఓటర్ల పురుషులు 459 మంది, మహిళలు 142 మంది, మహిళలు 142 మందిగాను 601 మంది వారి యొక్క ఓటు హక్కును వినియోగించు కోవడంతో 80.77 శాతం ఓట్లు నమోదయినాయి. అదే విధంగా ఉపాధ్యాయులు 22 మందిగాను 22 మంది ఓటును వినియోగించుకున్నారు. దీంతో 100 శాతం పోలైనట్లు ఎన్నికల అధికార ఫణికుమార్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఎస్ఐ యువరాజ్ ఏర్పాటు చేశారు.

ఎన్నికల సరళిని పరిశీలించిన ఉన్నం హనుమంతరాయ చౌదరి

ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న హనుమంతరాయ చౌదరి

శెట్టూరు, మార్చి 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో పట్టభద్రుల, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ సరళిపై కార్యకర్తలను నాయకులతో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమతరాయచౌదరి పరిశీలించారు. ఆయనతోపాటు శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్‌జి.శివశంకర్, మాజీ మండల కన్వీనర్ పాలబండ్ల తిప్పారెడ్డి, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి కరిడిపల్లి రంగప్ప, సిపిఐ నరసింహులు, జపయరాములు, మాజీ డీలర్ మారుతి, మండల టీడీపీ అధ్యక్షులు నరసింహులు, ఎల్లప్ప, హనుమంతరెడ్డి, పాతన్న, మాజీ సర్పంచు నాగశెట్టి, రామచంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నం మారుతి చౌదరిని గృహ నిర్బంధం చేయడం సిగ్గు చేటు - టీడీపీ నేతలు

గృహ నిర్బంధంలో టీడీపీ నేత ఉన్నంమారుతిచౌదరి

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త : మున్సిపాలిటీ కేంద్రం లో మాజీ ఎమ్మెల్యే ఉన్నం క్యాంపు కార్యా లయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా టీడీపీ యువనేత డాక్టర్ ఉన్నం మారుతి చౌదరిని గృహ నిర్బంధం చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఎక్కడికి పోకుండా కార్యకర్తలని ప్రజలను చైతన్యవంతులను చేస్తారన్న ఉద్దేశపూర్వకంగా మారుతి చౌదరి గృహ నిర్బంధం చేయడం దుర్మార్గం. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగ ఖండిస్తున్నట్లు వరు వెల్లడించారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- రెండు గంటలపాటు నిలబడి ఓటును వినియోగించుకున్న పట్టభద్రులు

రెండు గంటలు నిల్చుని ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు

చిన్నారులను సైతం ఎత్తుకుని ఓటు హక్కు వినియోగించుకున్న మహిళలు

బొమ్మనహాళ్, మార్చి 13 ప్రభాత వార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూ ల్‌లో ఎమ్మెల్సీ పట్టభద్రు ల, ఉపా ధ్యాయుల ఎన్నికలు సోమవారం ఉదయం 8 గంటల కు ప్రారంభమయ్యాయి. సాయంత్రం 4 గంటలకు ముగిసి నట్లు ఎన్నికల అధి కారులు తెలిపారు. 797 పట్టభద్రుల ఓటర్లు, 31 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా పట్టభద్రుల పురుషులు 531 మంది, స్త్రీలు 132 మంది మొత్తం 663 మంది, ఉపాధ్యాయులు పురుషులు 23 మంది, స్త్రీలు 7 మంది చిన్నప్లిలలను సైతం ఎత్తుకుని ఓటును వినియోగించు కున్నారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు పోలింగ్‌నత్తనడకన జరిగినా, 11 నుంచి మద్యాహ్నం3 గంటల వరకు ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం నుంచి 100 మీటర్ల దాకా రాజకీయ నాయకులు, ఇతరులుపోలింగ్ కేంద్రం వద్దకు రాకుండా కళ్యాణదుర్గం డివిజన్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు స్థానికులు తెలిపారు. మండే ఎండలో తాగునీరు అందించాలని ఓటర్లు కోరగా ఎన్నికల నిబంధనల మేరకు తాగునీరు ఇవ్వడం సాధ్యం కాదని ఎన్నికల అధికారులు దాటవేశారు. పోలింగ్ పరిశీలకులుగా హౌసింగ్ డిఇ ఎల్లప్ప, రూట్ ఆఫీసర్‌గా మండల సర్వేయర్ రవితేజ, ఎన్నికల నిబంధనల అధికారి తహశీల్దారు శ్రీనివాసులు, ఎంపిడిఓ షకీలా బేగంలతోపాటు బొమ్మనహాళ్ పోలీసులు, విఆర్‌ఓలు, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన టిడిని ఇన్‌చార్జ్

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చూపుతున్న ఉన్నం మారుతి చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని మూడు పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ సరళిని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు సమీక్షిం చారు. టీడీపీ యువనేత ఉన్నం మారుతి చౌదరి, ఆయన సతీమణి ఉన్నం వరలక్ష్మిలు తమ ఓటు హక్కును కళ్యాణదుర్గం పట్టణంలోని నార్త్‌ఉన్నత పాఠశాలలో 196 పోలింగ్ బూత్‌లో వినియోగించుకున్నారు.

సమర్థన దివ్యాంగుల ఆశ్రమానికి బియ్యం బస్తాల వితరణ

దివ్యాంగులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 13 ప్రభాత వార్త : మండలం లోని చెక్‌పోస్టు వద్ద వున్న సమర్థన దివ్యాంగుల ఆశ్రమా నికి సోమవారం బియ్యం బస్తాలను వితరణ చేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్‌సి ఎల్ రాష్ట్ర అధికారప్రతినిధి బేకరి గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రంగారెడ్డి, గాజుల కిష్టప్ప, మితాయి నారాయణప్ప, శ్రీదేవిలు ఆశ్రమానికి 5 బస్తాల బియ్యంతో పాటు 30 మితాయి బాక్సులను అందచేయడంతో దివ్యాంగులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఆటో సజ్జప్ప, పంచాయతీ కన్వీనర్, మీసేవ సూరి, ఉరుము నంజుండ, వెంకటేశులు, వెంకటసుబ్బయ్య, పాల కిష్టప్ప, రాజేంద్రప్రసాద్, నజ్జప్ప, ఠాగూర్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎంఎల్‌సి ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న పాపన్న రంగారెడ్డిలు

చిలమత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు సజావుగా జరిగాయి. మండల వ్యాప్తంగా 782 మంది పట్టభద్రులు వుండగా వీరిలో 565 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొనగా 72 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో 32 మంది ఓటర్లు వుండగా వారిలో 31 మంది తమ ఓటు హక్కు వినియోగించుకొనగా 97 శాతం పోలింగ్ నమోదైంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో చివరి గంట సమయంలో అత్యధికంగా 135 ఓట్లు నమోదు కావడం విశేషం. మండలంలో గతం కంటే అత్యధికంగా ఓటరు శాతం నమోదు కావడంతో ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపారన్నది ఆసక్తిగా మారింది. పట్టభద్రుల స్థానానికి టిడిపి మండల అధ్యక్షులు రంగారెడ్డి, మాజీ రాష్ట్ర ఖాదీబోర్డు డైరెక్టర్ డిఎన్ పాపన్నలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

లేపాక్షిలో 73.50 శాతం పోలింగ్ నమోదు

బారులు తీరిన ఓటర్లు

లేపాక్షి, మార్చి 13 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో 73.50 శాతం పోలింగ్ నమోదైందని తహశీల్దార్ బాబు తెలిపారు. మండల వ్యాప్తంగా 566 మంది ఓటర్లు వుండగా 416 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 305 మంది, స్త్రీలు 111 మంది వున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ నమోదైందని తహశీల్దార్ తెలిపారు. మండల వ్యాప్తంగా 35 మంది ఉపాధ్యాయులు వుండగా వీరిలో పురుషులు 25 మంది, స్త్రీలు 10 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మునీర్‌అహ్మద్ ఆధ్వర్య ంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ జరుగుతున్న తీరును డిఎస్‌పి యశ్వంత్ పరిశీలించారు. సిపిఐ మండల కార్యదర్శి శివప్ప పోలింగ్ ఆవరణలో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల వ్యవసాయాధికారి శ్రీలత, హౌసింగ్ ఆఫీసర్ వాసంతి రూట్ ఆఫీసర్లుగా పనిచేశారు.

పోలింగ్ సరళిపై ఎమ్మెల్యే ఆరా

తన అనుయాయులతో ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ మార్చి 13 ప్రభాతవార్త

మండలంలో ఉపాధ్యా, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిపై సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆరా తీశారు. తన అనుయాయులను మండల కేంద్రంలో కలుసుకుని విచారించారు. వైకాపా కన్వీనరు వన్నూరుస్వామి, రాయదుర్గం మార్కెట్ యార్డ్‌ఛైర్మెన్ బోజరాజునాయక్, మండల సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి ఇతర వైకాపా నాయకులను కలిసి ఎంత శాతం పోలింగ్ నమోదయ్యింది. ఎంత మంది పట్టభద్రులు, ఎంత మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు రహంతుల్లా, వైకాపా సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, పద్మనాభరెడ్డి, మురళీధర్‌రెడ్డి, ఎస్.హెచ్.ఆర్, విజయగౌడ్, గిన్నిగౌడ్, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, పరమేశ్వర్, ఉపసర్పంచు కరిడి మల్లికార్జున, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షుడు సురేష్‌యాదవ్, వైకాపా నాయకులు సింగాడి మంజునాథ్, జయరాం, ఖాశీంపీర, శివారెడ్డి, ఇమ్రాన్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కూలీలు

గుద్దుకున్న రెండు ఆటోలు

గాయపడ్డ కూలీలను బళ్ళారికి తరలిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ మార్చి 13 ప్రభాత వార్త : మండలం లోని ఓబుళాపురం సమీపంలో సోమ వారం జరిగిన రోడుడ ప్రమాదంలో రెండు ఆటోలు గుద్దుకున్న ఘటనలో ముగ్గురు మహి ళలు తీవ్రంగా గాయపడగా మరో పదిమంది స్వల్ప గాయాల పాలయ్యారు. ప్రత్యక్ష సాక్షులు, ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి వివరాల మేరకు కర్నాటక ప్రాంతం పైకనిమి, మల్లాపుర గ్రామాలకు చెందిన కూలీలు బళ్ళారి జిల్లా సమీపంలోని కమ్మరచేడు గ్రామంలో కూలిపనులు ముగించుకుని స్వగ్రామాలకు 20 మంది కూలీలు ఆటోలో బయలు దేరారు. మర్గామధ్యంలో ఓబుళాపురం సమీపంలోని బళ్ళారి నుంచి బెంగళూరు వెళ్ళే జాతీయ రహదారిపై కూలీలతో ఆటో ముందు వెళ్తున్న పానియాలు (కూల్‌డ్రింక్స్) ఆటోను వెనకవైపు నుండి ఢీ కొంది. ఈ ఘటనలో కూలీలు కవిత, అంజనమ్మ, దేవమ్మ తీవ్రగాయాల పాలుకాగా మరో పదిమంది స్వల్ప గాయాల పాలయ్యారు. గాయపడిన మహిళా కూలీలకు డి.హిరేహాళ్ ప్రాథమికి ఆరోగ్య కేంద్రంలో ప్రథమచిక్సి అనంతరం మెరుగైన చికిత్స కోసం పోలీసులు బళ్ళారి విమ్స్‌కు తరలించారు. కూలీలతో వెళ్తున్న ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఆటో నడిపినట్లు ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.తెలిపారు.

ముగిసిన పోలింగ్...పెరిగిన ఓటింగ్

పోలింగ్‌బూత్ వద్ద బారులు తీరిన పట్టభద్ర ఓటర్లు

డి.హిరేహాళ్ మార్చి 13 ప్రభాత వార్త : మండలంలో పట్టభద్రులు, ఉపాధ్యా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాం తంగా ముగిసింది. ఉపాధ్యా ఓటర్లు వంద శాతం పోలింగ్ జరుగగా పట్టభద్రు లు 82.86 శాతం పోలింగ్ జరిగింది. పట్టభద్రుల ఓటర్లు 601 ఉండగా 498 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఉపాధ్యా ఓటర్లు 15 మంది ఉండగా 15 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశలలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల పోలింగ్ బూత్, ఉపాధ్యాయుల పోలింగ్‌బూత్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి పరిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. బందోబస్తు, పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సరళి తదితర అంశాలను ఇన్‌ఛార్జ్ తహశీల్దారు బసవకుమార్, ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు పర్యవేక్షించారు. ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ పలు జాగత్తలు చేపట్టారు. వైకాపా, టిడిపి నాయకులు మద్య ఎలాంటి సంఘటనలు జరక్కుండ ఎస్.ఐ. ఇరుపార్టీల వారికి హెచ్చరికలు జారీచేసి పోలింగ్‌బూత్‌లకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టారు.

సజావుగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికలు

బెలుగుప్ప, మార్చి 13 ప్రభాతవార్త

రవీంద్రరెడ్డి స్టిక్కర్ చూపుతున్న దృశ్యం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా సాగాయి. తహశీల్దారు ఈశ్వరయ్యశెట్టి ఆధ్వర్యంలో, ఎస్ఐ రామకృష్ణ పర్యవేక్షణలో ఎన్నికలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు నిర్వహించారు. మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ 751 మందికిగాను 603 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యాయులవి 31 పోలయ్యాయని ఎన్నికల అధికారులు తెలియజేశారు. అందులోభాగంగా వైకాపా అభ్యర్థి రవీంద్రరెడ్డి ఫోటోను తీసుకుని రావడం వల్ల కొద్దిపాటి సమస్యగా ఉండినా అందరు అధికారులు సర్ది చెప్పారు. అనంతరం వైఎస్ఆర్‌సిపి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు వారు ఇచ్చిన ఏజెంట్లలో కూర్చునరి ఓటు హక్కును పరిశీలిస్తూ ఓటు వేయించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపిపి పెద్దన్న, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, కరుణాకర్, శివలింగప్ప, సర్పంచులు రామిరెడ్డి, మారుతిరెడ్డి, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించు కోవడానికి వచ్చిన ఓటర్లు

"మహామనిషి" పుస్తక రయితకు ఉగాది జాతీయ పురస్కారం

ఉద్దండం చంద్రశేఖర్

పుట్టపర్తిరూరల్, మార్చి 13, ప్రభాతవార్త

ప్రముఖ కవి, సినీ వాయిస్ డబ్బింగ్ ఆర్టిస్ట్ డా.ఉద్దండం చంద్రశేఖర్ రచించిన "మహామనిషి" పుస్తకానికి ఉగాది జాతీయ పురస్కారం లభించినట్లు ఆయన తెలియజేశారు. ఈ మేరకు కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఛైర్మన్ బి.మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి కళ్ళే వెంకటేశ్వర శాస్త్రీలు సోమవారం ఉగాది పురస్కార ప్రధాన ఉత్సవ ఆహ్వానాన్ని రచయిత ఉద్దండం చంద్రశేఖర్‌కు పంపించడం జరిగిందని తెలియజేశారు. ఈ నెల 19న బెంగుళూరులోని కల్యాణ్ నగర్ ఇండో ఏషియన్ అకాడమీలో జరిగే సాహితీ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మినారాయణ చేతుల మీదుగా ఆయనకు శోభకృతునామ సంవత్సర ఉగాది జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు సమాఖ్యప్రతినిధులు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉద్దండం చంద్రశేఖర్ వెన్నెల సహృదయ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో వంద సాహిత్య సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. "మహామనిషి" పుస్తకాన్ని మానవీయ కోణంలో రచించి సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు రచయితలు, టి.వి., సినీ రంగ ప్రముఖులు, అభినందనలు తెలిపారు.

ప్రశాంతంగా శాసన మండలి ఎన్నికలు

కొత్తచెరువు, మార్చి 13, ప్రభాతవార్త

ఓటు హక్కు వినియోగించుకుంటున్న కొత్తచెరువు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాధ

మండల కేంద్ర మైన కొత్తచెరువులో నిర్వహించిన శాసన మండలి ఎన్నికలు సోమవారం ప్రశాం తంగా ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు పట్టభద్రు లకు రెండు పోలింగ్ బూత్‌లు, ఉపాధ్యా యులకు 1 పోలింగ్ బూత్‌ను అధికారు లు ఏర్పాటు చేశారు. ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 1715 పట్టభద్రుల ఓట్లు ఉండగా, వాటిలో 1347 ఓట్లు పోలై 78.84% పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే 120 ఉపాధ్యాయుల ఓట్లు ఉండగా, 114 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 95శాతం పోలింగ్ నమోదైంది. మొదటి బూత్ 221లో 853 ఓట్లకుగాను పురుషులు 474 ఓట్లు, స్త్రీలు 236 ఓట్లు మొత్తం 710 ఓట్లు పోలయ్యాయి. రెండవ పోలింగ్ బూత్ 222లో 862 ఓట్లకు గాను 424 ఓట్లు పురుషులు, 213 ఓట్లు మహిళలు మొత్తం 637 ఓట్లు పోలయ్యాయి. మూడవ పోలింగ్ బూత్ 109లో 120 మంది టీచర్లకు ఓట్లు ఉండగా పురుషులు 79 మంది, మహిళలు 35 మంది మొత్తం 114 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 04 గంటల తరువాత కడా ఇంకా ఓటర్లు క్యూలైన్‌లో ఉండడంతో దాదాపు గంట పాటు అదనంగా పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి, సిఐ జయనాయక్, ఎస్ఐ కె.ఎం.లింగన్న, పోలింగ్ అధికారులు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిబందోబస్తు చర్యలు తీసుకున్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే మాలగుండ్ల

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త : పశ్చిమరాయలసీమ పట్ట భద్రులు, ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికలు సోమవారం గోరంట్ల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతుండడంతో పోలింగ్ సరళిని పెను కొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యావంతులు ప్రతి ఒక్కరు తమఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ భాగ్యరేఖ

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త : పశ్చిమరాయ లసీమ పట్టభద్రులు, ఉపాధ్యా యుల ఎంఎల్‌సి ఎన్నికలు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సోమవారం ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ పరిశీలించా రు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా ప్రశాంతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆదేవిధంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని తహశీల్దార్ రంగనాయకులును ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాలవద్ద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విస్తృత సేవలు

-ప్రశంసలందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 12 మంది వాలంటీర్లు

03ATP13 FF_03ATP13 FF.qxd 13-03-2023 PM 11:09 Page 1

జగన్మోహన్‌రెడ్డి పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష
- ఏడిసిసిబి చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరా

పామిడి, మార్చి 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార పార్టీ తిరుగు లేని శక్తిగా ఆవిర్భవించి మరో 30 ఏళ్ళు ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారని వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. శాసనమండలి ఎన్నికల నేపద్యంలో పట్టణంలోని ప్రభుత్వ టిసి ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత సోమవారం తమ ఓటుహక్కును వినియోగిం చుకున్నారు. ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భావం జరిగిందని తెలియజేస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమం త్రి జగన్మో హన్‌రెడ్డి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూనే వారి అభ్యన్నతికి అత్యదిక ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల స్థానం వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డితో రాష్ట్రం లోని పార్టీ పట్టభద్రులు, ఉపాద్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులందరి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఏ ముఖ్య మంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కు తుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని పామిడి వీరాంజనేయులు, లిఖిత వెల్లడించారు.

ఓటుహక్కును వినియోగి ంచుకున్న పామిడి వీరా, లిఖిత

జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అండ్-17 జట్ల ఎంపిక

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త

జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అండర్-17 బాల, బాలికల జట్ల ఎంపిక ప్రక్రియ అనంతపురం టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ అనంతపురం జిల్లా కార్యదర్శి చ ందన అన్వర్-బాషా ఒక ప్రకటన ద్వాఆర తెలియజేశారు. జిల్లా స్థాయి టోర్నమెంట్ రన్నర్స్ ప్రథమ, ద్వితీయ బహుమతులు ఉంటాయని, ఇందులోనే ఎంపిక ప్రక్రియ జరుగు తుంది అని తెలిపారు. ఈ టోర్నమెంట్ అనంతపురం నగరంలోని స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో (పిటిసి) మార్చి 15న నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి జట్టు రుసుము 1200 ఉంటుందని జట్టు కాకుండా వ్యక్తగతంగా వచ్చే క్రీడాకారులకు 300 ప్రవేశ రుసుము ఉంటుందని, వచ్చేటప్పుడు ఆధార్ కార్డుతో హాజరు కావాలని సూచించారు. ఈ టోర్నమెంట్ ఉదయం 9 గంటలకు మొదలవుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 63094 30837 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

బుక్కరాయసముద్రం మండలంలో 81 శాతం పోలింగ్

బుక్కరాయసముద్రం,
మార్చి 13 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎన్నికల్లో భాగంగా సోమవారం బుక్క రాయ సముద్రం మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో 81 శాతం మంది గ్రాయేడ్స్ తమ ఓటు హక్కు విని యేగించుకున్నారు. బుక్కరాయ సముద్రం మండలంలో మెత్తం 1642 మంది ఓటర్లు ఉండగా అందులో 1340 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 81శాతం పోలయ్యయి. ఉపాధ్యాయులు మండలంలో 83 మంది ఓటర్లు ఉండగా అందులో 80 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాన్ని అనంతపురం ఆర్డిఓ మధుసూదన్ తనికి చేశారు. సంబందిత అదికారులకు పలుసూచనల తెలియజేశారు. వారి వెంట మండల తహశీల్దార్ మొహన్‌కుమార్, ఎంపిడిఓ తేజోత్స్న ఉన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూలో నిలిచి ఉన్న ఓటర్లు

రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిపిఐ నేత రామకృష్ణ

రాప్తాడు, మార్చి 13 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, సహాయ కార్యదర్శి న ఆగరాజు, రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర, సహాయ కార్యదర్శి ఎం.చలపతి, మహ్మద్ రఫీ, కాటమయ్య, కుళ్లాయిస్వామి, రవి, సన్ని, హరీష్, రామాంజినేయులు, చందు, ప్రసాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిపిఐ నేత రామకృష్ణ

ఓటుహక్కు వినియోగించుకున్న బండారుశ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం మార్చి 13 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్న శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ ఓటుహక్కు వినియోగించుకొని పోలింగ్ కేంద్రం వద్ద నాయకులతో పర్యవేక్షణచేస్తు పోలింగ్ గురించి నాయకులను ఆడిగి తెలుసుకు న్నారు. వారి వెంట టిడిపి నాయకులు పసు పుల హనుమంతురెడ్డి, దండువారిపల్లి ఆదినారాయణ, ఓబుళపతి, ఎస్‌కె వెంకటేష్, పొదరాళ్ళ రవీంద్ర, వడ్డె రామాంజి తదితిరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకొన్న బండారు శ్రావణీశ్రీ

యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం - కాపాడిన పోలీసులు

బుక్కరాయసముద్రం, మార్చి 13 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన వినోద్ కుమార్(25) సోమవారం పురుగు లమందు తాగి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి వినోద్ కు మార్ వృత్తి నిత్య బేల్దారి పనులు చేసుకుంటు జీవనం సాగించే వారు. కుటుంబ కలహాలతో సోమవారం బు క్కరాయ సముం గ్రామ శివార్లలో పురుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పోలీసులకు 100 విభాగంకు సమచారం రావడంతో బ్లూకోల్ట్ 6 కానిస్టేబుల్ సురేంద్ర వెంటనే స్పందించి బందువులకు సమా చారం అందించి 108 వాహనం ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వినోద్‌కుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

వినోద్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం టూవీలర్‌లో తీసుకెళ్తున్న కానిస్టేబుల్

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పెద్ద ఎత్తున పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాదాపు 963 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా, అందులో 761 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 78 శాతం పోలైనట్లు తెలిపారు. టీచర్లవి 25 ఉండగా 21 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారి తహశీల్దారు ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శింగనమలసర్కిల్ ఇన్స్‌పెక్టర్ అస్సర్ బాషా, ఎంపిడిఓ నిర్మలా కుమారి, ఎస్సై శ్రీనివాసులు తదితరులు ఎమ్మెల్సీ ఎన్నికలను పర్యవేక్షించారు.

బారులు తీరిన ఓటర్లు

మార్చి 15 నుంచి ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త

మార్చి 15 నుంచి ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని ఇంటర్మీడియెట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి సి.సురేష్ బాబు ఒకప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని 99 పరీక్ష కేంద్రాలలో నిర్వహించుటకు ఇంటర్మీడియెట్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు (ప్రధాన పరీక్షలు 29/03/2023వరకు) ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు.

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం,
మార్చి 13 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలించిన జిల్లా పోలీసుల వ్యూహం. హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్‌ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. సుమారు 1200 మంది పోలీసులచే బందోబస్తుచర్యలు, జిల్లా యంత్రాంగంతో కలిసి పటిష్ట చర్యలు తీసుకుంది. క్షేత్రస్థాయిలో అ ద్బుతంగా పని చేసిన హోంగా ర్డు/కానిస్టేబుళ్లు/హెడ్ కానిస్టేబుళ్లు/ఏఎస్సైలు/ ఆ పైస్థాయి అధికారులు, మహిళా పోలీసులు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి లోతైన పర్యవేక్షణ, క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.

కెఎస్ఆర్ పాఠశాలలో ఓటరుల గుర్తి ంపు కార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప కాగినెల్లి

పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించిన చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు,
మార్చి 13 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రాప్తాడు నియోజ కవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను వైఎస్ ఆర్‌సిపి ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డిలు పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కుమ్మర మొల్ల మాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త

కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం, కుమ్మర శాలివాహన ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ ఉమ్మడి అనంతపురం జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో తెలుగు తొలి కవయిత్రి, రామాయణం రచయిత్రి కుమ్మరమొల్ల మాంబ జయంతిని సోమవారం నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులుగా కుమ్మర ఓబుళపతి జిల్లా అధ్యక్షులుగా జెకె.రామాంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోటపల్లి కె.శ్రీనివాసులు లతోపాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర మల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన దండు

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ హైస్కూల్‌లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించారు. టిడిపి అనంతపు ర ంపార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్య యర్శి శ్రీధర్ చౌదరి, టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనా యుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ 138 పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి వస్తున్న ఓటర్లకుఓటర్ స్లిప్పులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నేతల దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, శ్రీనివాసులు, బెస్త అమర్‌నాథ్, బ్యాళ్ల సుదర్శన్, ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, మహ్మద్‌గౌస్, కాయల సురేష్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న దండు శ్రీనివాసులు

ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించిన టిడిపి నేతలు

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌ను టీడీపీ నేతలు మండల కేంద్రంలోని 138వ పోలింగ్ కేంద్రం వద్ద పరిశీలించారు. సోమవారం టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి గంజే నాగరాజు, అనంతపురం తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సీనియర్ నాయకులు గోరట్ల మారుతి నాయుడు, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, నాగముని, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, మాసుల్ చంద్రమోహన్, నాగరాజు, చెంద్రాయుడు, లోలూరు నారాయణస్వామి, రహంతుల్లా, గుర్రం లక్ష్మినారాయణ, బిసి నాయకుడు బ్యాళ్ల నాగేంద్ర, కోయగూర పెద్దన్న, చిరంజీవి, చిన్న పెద్దన్న, ఎరిస్వామి, దాల్ వీరనారాయణ, సుదర్శన్ నాయక్, నారాయణస్వామి, కెసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అనంత జిల్లా తుమ్ములపెంట సున్నపురాయి గనులు..
- ఫైవ్ స్టార్ రేటింగ్ పొందిన అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ

అనంతపురం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలో ఉన్న తుమ్ములపెంట లైమ్ స్టోన్ గనులు ఖ్యాతి వహించారు. అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్‌కు చెందిన పదమూడు లైమ్ స్టోన్ మైన్స్ మార్చి 1, 2023 ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ 75వ వార్షికోత్సవ వేడుకల్లో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ నుంచి 2021- 22 సంవత్సరానికిగాను 5-స్టార్ రేటింగ్‌ను పొందాయి. ఈ ప్రతిష్టాత్మక అవార్డు పొందిన 13 సున్నపురాయి గనుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ఉన్న తుమ్ములపెంట లైమ్ స్టోన్ మైన్ ఒకటి. భారతదేశంలోని అన్ని రంగాలలో ఏ కంపెనీకి అయినా అత్యధిక సంఖ్యలో ప్రధానం చేయబడిన 5-స్టార్ రేటింగ్ అవార్డులు ఇవి. శాస్త్రీయ, సమర్థవంతమైన, స్థిరమైన మైనింగ్, ఆమోదించబడిన ఉత్పత్తికి అనుగుణంగా, భూమి, పునరావాసం, ఇతర సామాజిక ప్రభావాలు వంటి పారామితులపై ఉత్తమ పనితీరు కనబడిన గనులకు రేటింగ్‌లు ఇవ్వబడ్డాయి. ఈ సందర్భానానికి గుర్తుగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి, మైనింగ్ యొక్క అన్ని అంశాలలో అసాధారణమైన పనితీరును ప్రదర్శించినందుకు భారతదేశ మైనింగ్ రంగానికి సహకరిం చినందుకు అల్ట్రాటెక్‌ని సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో గనుల మంత్రిత్వ శాఖ కేంద్ర కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికలు

నార్పల రూరల్,
మార్చి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎంఎల్‌సి ఎన్ని కలు ప్రశాంతంగా జరిగా యి. మండల కేంద్రంలో 1575 మంది పట్టభద్రులు వుండగా వీరిలో 1183 మంది తమ ఓటు హక్కు వినియోగి ంచుకోగా 75.1 శాతం పోలింగ్ నమో దైంది. అలాగే ఉపాధ్యాయులు 56 మంది వుండగా వీరిలో 54 మంది ఓటు వేయగా 96.42 శాతం పోలింగ్ నమోదైంది. మండ లంలోని సీనియర్ వైసిపి నాయకులు, మాజీ సర్పంచు నార్పల సంజీవరెడ్డి పట్టభద్రుల ఓటును వయసు నిమిత్తం లేకుండా వినియోగించుకున్నారు. చదువుకున్న ప్రతి పట్టభద్రునికి గ్రాడ్యుయేట్ ఓటు ఒక సామాజిక గౌరవమన్నారు. గ్రాడ్యుయేట్ ఓటుని సద్వినియోగం చేసుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా నార్పల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచు నార్పల స్వాతిలతారెడ్డిలు గ్రాడ్యుయేట్ ఓటును వినియోగించుకున్నారు.



ఓటు వేస్తున్న దృశ్యం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ర్యాలీ చేస్తున్న దృశ్యం

నార్పల రూరల్, మార్చి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఎటిఎల్ సుశీలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. దాదాపు 70 మంది మహిళలు కలిసి ఊరిబయట మారెమ్మగుడి ఆవరణలో బాల్య వివాహాల గురించి, మహిళల సమస్యల గురించి చర్చించుకున్నారు. అనంతరం భోజనాలు చేసి పలు రకాల క్రీడాపోటీలు ఆనందంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సివి గోవిందప్ప, 1098 చంద్రశేఖర్, యాంటీవైరస్ పార్వతి, నెట్‌వర్క్ లీడర్లు పూజారి చైతన్య, వెంకటరత్నమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గాలి జనార్దన్‌రెడ్డి అక్రమ కబ్జా ఆస్తులపై అమిత్‌షాకు ఫిర్యాదు
- మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్

బళ్లారి, మార్చి13, ప్రభాతవార్త ; బళ్లారి నగరంలో మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి అక్రమంగా కబ్జా చేసిన ప్రజల ఇళ్లు, ఆస్తులపై కేంద్రహోం శాఖ మంత్రి అమిత్‌షాకు ఫిర్యాదు చేయనున్నట్లు, బాధితులు ఎవరైనా ఉంటే తన వద్దకు వచ్చి తమ ఆస్తులకు సంబంధించి వివరాలు తెలపాలని మాజీ ఎమ్మెల్యే అనిల్ హెచ్.లాడ్ తెలిపారు. తన నివాసంలో సోమవారంనాడు పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన నగరంలో సార్వజనికుల్ని బెదిరించి వారి ఇళ్లను స్వాధీనపరుచుకుని, తన సంబంధీకుల పేరిట గాలి జనార్దన్‌రెడ్డి రిజిస్టర్ చేయించారని ఆరోపించారు. అందుకు ఉదాహరణ వీరన్నగౌడ కాలనీలో తన తల్లి పేరిట ఉన్న ఇంటిని తమ మామ పరమేశ్వరరెడ్డి పేరిట అక్రమంగా గాలి జనార్దన్‌రెడ్డి రిజిస్టర్ చేయించారన్నారు. 2008లో తాను ఆ ఇల్లు కొనుగోలు చేసినట్లు, సర్వేనంబర్ 159లో ఉన్న తన ఇంటిని అక్రమంగా తన మామ పేరిట గాలి జనార్దన్‌రెడ్డి రిజిస్టర్ చేయించారని, అలాగే నగరంలోని హవంబావి, వీరన్నగౌడ కాలనీ, టీబీ షానిటోరియం ప్రాంతాల్లో వందలాది ఎకరాలను అక్రమంగా కబ్జా చేశారని పేర్కొన్నారు. బళ్లారి టీబీ శానిటోరియం వద్ద సుమారు 150 ఎకరాల భూమి అక్రమంగా తన మందీమార్బలంతో దౌర్జన్యంగా ఆక్రమించుకున్న జనార్దన్‌రెడ్డి స్థానిక హవంబావి ప్రాంతంలోని నదాఫ్ నూరు ఎకరాల భూమిని కూడా కబ్జా చేశారని తెలిపారు. ప్రజలకు ఈవిధంగా దౌర్జన్యం చేసిన మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ముగ్గురు ప్రముఖ వ్యక్తులతో రహస్యంగా ఈ అక్రమ ఆస్తులు దౌర్జన్యంగా పొందారన్నారు. జనార్దన్‌రెడ్డి కారణంగా తమ స్థలాలు కోల్పో యిన వారు తగిన దాఖలాలు అందజేస్తే రెండు మూడు రోజుల్లో ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి అమిత్‌షాకు దాఖలాలతో సహా ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

- కాంగ్రెస్ టికెట్ ఆశావహుల్లో నేనూ ఉన్నా....

రానున్న కర్ణాటక విధానసభ ఎన్నికల్లో బళ్లారి నగర క్షేత్రం కాంగ్రెస్ టికెట్ ఆశావహుల్లో తానూ ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్ తెలిపారు. టికెట్ కచ్చి తంగా తనకు లభించే విశ్వాసం ఉన్నద న్నారు. ఇప్పటికే తన పేరిట హైకమాండ్ నేతల స్క్రీనింగ్ కమిటీలో పరిశీలనలో ఉన్నదని తెలిపిన ఆయన కాంగ్రెస్‌లో కొత్త బెర్తులకు అంతగా అవకాశం ఉండదని తెలిపిన ఆయన, తనకు టికెట్ ఇస్తే గతంలో తాను పొందిన 60 వేల ఓట్ల సంఖ్య నుంచి గెలుపు స్థాయికి చేరుకుంటానని తెలిపారు. ఒకవేళ తనకు కాంగ్రెస్ టికెట్ నిరాకరిస్తే ఎమ్మెల్సీ పదవికైనా తాను సిద్ధమేనని, ఇందుకోసం సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను, పార్టీ సీనియర్ నాయకులను విజ్ఞప్తి చేస్తానని అనిల్‌లాడ్ వివరించారు.

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్

కాంగ్రెస్ కార్యాధ్యక్షుడు ధ్రువనారాయణ మృతిపట్ల శ్రద్ధాంజలి

కాంగ్రెస్ పార్టీ కార్యాధ్యక్షుడు ధ్రువనారాయణ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే బి.నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు

బళ్లారి, మార్చి13, ప్రభాతవార్త ; కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ, కేపీసీసీ కార్యాధ్యక్షుడు ధ్రువనారాయణ గుండెపోటుతో శనివారం మృతిచెందారు. ఈ నేపథ్యంలో నగరంలోని ప్రగతిపర సంఘ సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రయివేట్ హోటల్‌లో సోమవారంనాడు శ్రద్ధాంజలి సభను ఏర్పాటు చేశారు. రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర ధ్రువనారాయణ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంలో మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా ఉన్న ధ్రువనారాయణ అకాల మరణం పార్టీకి తీవ్ర నష్టం మిగిల్చిందన్నారు. కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు తీవ్ర దు:ఖం కలిగించిందని, ఒక్క కాంగ్రెస్ పార్టీ కాకుండా బీజేపీ, జేడీఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులకు ఎంతో ఆప్తుడిగా, స్నేహజీవిగా మెలిగిన ధ్రువనారాయణ హఠాన్మరణంతో పక్షాతీతంగా అందరూ ఆయన పార్థివదేహం దర్శనం చేసుకుని కన్నీరు పెట్టడం కనిపించిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ ప్రచార సమితి బళ్లారి రూరల్ విభాగం అధ్యక్షుడు ముండ్రగి నాగరాజ్, కేపీసీసీ సభ్యుడు ఎల్. మారెన్న, వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్, బళ్లారి జెడ్పీ సంగనకల్ క్షేత్రం మాజీ సభ్యుడు ఎ.మానయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తదితర నాయకులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

ఆర్మీ జవాన్‌కు ఘనంగా అంత్యక్రియలు
- స్వార్డ్ ఆఫ్ హనర్‌తో తుపాకితో గాల్లోకి కాల్పులు జరిపిన తోటి సైనికులు

మృత దేహంపై జాతీయ పథాకం కప్పి అంతిమ వీడ్కోలు పలుకుతున్న సైనికులు

ఓబుళదేవరచెరువు, మార్చి 13, ప్రభాతవార్త : తనకల్లు మండలంలోని మండ్లిపల్లికి చెందిన ఆర్మీ జవాన్ సోమశేఖ ర్‌రెడ్డి(35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా సోమవారం దేశాన్ని కాపాడ్డానికి మిలటరీలో సైని కునిగా పనిచేస్తున్న సోము మృతి చెందిన విషయాన్ని తోటి సైనికులు తెలుసుకుని ఓడీచెరు వు మండం వేమారెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సైనికుడైన సోము మృత దేహంపై జాతీయ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మృతికి గౌరవ సూచికంగా భారతదేశ మిలటరీ సాంప్రదాయం ప్రకారం స్వార్డ్ ఆఫ్ హనర్‌తో మిలటరీ తుపాకితో గాల్లోకి కాల్పులు జరిపి సగర్వంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ స్వార్డ్ ఆఫ్ హనర్ కేవలం మిలటరీ సైనికులు, గవర్నర్, రాష్ట్రపతి లాంటి దేశభక్తిగల వారికి మాత్రమే నిర్వహించడం ఆనవాయితీ. కాగా వేమారెడ్డిపల్లిలో జరిగిన ఈప్రక్రియను అందరూ ఎంతో ఆసక్తిగా వీక్షించించారు.

పాడే మోస్తున్న పలువురు అధికారులు

నేడు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

.అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త

ఈ నెల 14వ తేది మధ్యాహ్న భోజనము అందరూ విద్యార్తులు మధ్యాహ్న భోజనం చేసిన

04ATP13_04ATP13.qxd 13-03-2023 PM 11:07 Page 1

పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న మాజీ మంత్రి రఘువీర్

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల, ఎమ్మెల్యే తిప్పేస్వామి

ఓటు హక్కును నిర్వహించుకుంటున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర టౌన్,
మార్చి 13 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పట్టబద్ర, ఉపాధ్యాయ పట్టబద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రంను సందర్శించి నియోజక వర్గానికి చెందిన ఇద్దరు నేతలు ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా సాదాసీదా వ్యక్తుల్లో క్యూ లైన్‌లో వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తొలుత తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి, తదనంతరం మాజీ మంత్రి, మాజీ కాంగ్రెస్ పార్టీ రథసా రథి రఘువీరారెడ్డి పోలింగ్‌కేంద్రాన్ని సందర్శించి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే ఓటు హక్కు వినియోగించుకునే సమయ ంలోమాజీ మంత్రి రఘువీరారెడ్డి కొద్ది పాటి సమయం తడబాటుపడ్డారు. ముఖ్యంగా పోలంగ్‌కేంద్రంలో మౌలిక వసతులు కరవవ్వడంతో చీకటి అలుముకున్న నేపథ్యంలో రఘువీరా బ్యాలెట్ పేపర్‌ను తీసుకుని కిటికీ వద్దకు చేరుకుని అభ్యర్థి వరుస సంఖ్యలను గుర్తించి ప్రత్యేకంగా ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్ ఆర్ పార్టీకి చెందిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్‌రెడ్డి, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, టిడిపి పార్టీ తరుపున కార్యనిర్వహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, టిడిపి పార్టీ తరుపున కార్యనిర్వహక కార్యదర్శి రాధాకృష్ణ, బిజెపి తరుపున పట్టణ అధ్యక్షులు పురుషోత్తం, జనరల్ సెక్రెటరీ గుప్త తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పామిడిలో 79.31 శాతంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- పోలింగ్ తీరును పరిశీలించిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

.ఓటుహక్కును వినియోగించుకునేందుకు క్యూలో నిలబడ్డ ఓటర్లు.

పోలింగ్ కేంద్రంలో తహశీల్దార్, సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి, మార్చి 13 ప్రభాతవార్త

శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలకు సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా 79.31 శాతంతో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అక్కడున్న తహశీల్దార్ సునీతాబాయి, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పామిడి మండలంలో ఉపా ధ్యాయ ఓటర్లు 122, పట్టభద్రుల ఓటర్లు 1773 ఉండగా సాయంత్రం పోలి ంగ్ ముగిసే సమయానికి ఉపాధ్యాయ 75 పోలింగ్ కేంద్రంలో పురుషులు 84, స్త్రీలు 34 మంది మొత్తం 118 ఓటుహక్కును (96. 72 శాతం) విని యోగించుకోగా, పట్టభద్రుల 161 పోలిగ్ కేంద్రంలో పురుషులు 568, స్త్రీలు 205 మొత్తం 773 (83.29శాతం), 162 పోలింగ్ కేంద్రంలో పురుషులు 452, స్త్రీలు 160 (72.42 శాతం) తమ ఓటు హక్కును విని యోగించు కున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వైసీ పీ, టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థుల ప్రతినిధులంతా ఓటర్లను సమన్వయం చేసు కుంటూ పోలింగ్ కేంద్రాలకు రప్పించుకుని ఓట్లను వేయించారు. ఇదేక్ర మంలో వైసీపీ ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ శోభామధుసూదన్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మకచెన్నకేశవరెడ్డి, సచివాలయ కన్వీనర్లు ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, జోజోడే కుమార్, నీలూరు రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ఎం.హెచ్.లక్ష్మి నారాయణరెడ్డి, ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, ప్రధాన కారదర్శి వడ్డేశివ, పాళ్యం నారాయణస్వామి, పల్లె శ్రీనివాసులు, రామగిరి ఆనంద్, పిడిఎఫ్ నాయకులు కట్టకిందపల్లి రామాంజనేయులు, అణిమిరెడ్డి, రహీమ్ లు పోలింగ్ కేంద్రాల సమీపంలో శిభిరాలను ఏర్పరుచుకుని తమ తమ అభ్యర్థులకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటుహక్కును విని యోగి ంచుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న ఓటర్ల ను అభ్యర్థించటం గమనార్హం. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరుగకుండా సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ చాంద్‌బాషా పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు చర్యలను చేపట్టారు.

ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్సీ ఓటింగ్

టీచర్లు 89.5శాతం, పట్టభద్రులు 75శాతం పోలింగ్

ఎన్నికల అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న ఎస్సీ రాహుల్‌దేవ్‌సింగ్

రెవెన్యూ అధికారులతో ఓటింగ్ సరళని తెలుసుకుంటున్న ఆర్డీఓ తిప్పేనాయక్

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న తహశీల్దార్ యుగేశ్వరీదేవి

బత్తలపల్లి,
మార్చిన 13 ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఎంఎల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉపాధ్యాయులు 89.5శాతం, పట్టబ్ర్ద్రులు 75శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంఎల్సీ ఎన్నికలకు సంబంధించి రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9గంటల నుండే క్యూలైన్‌లో ఓటర్లు బారులుతీరారు. మండలంలో పట్టభద్రుల ఓట్లు 1092 వుండగా అందులో పురుషుటు 603, మహిళలు 215మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులలో 58మంది వుండగా అందులో పురుషులు 39మంది, మహిళా ఉపాధ్యాయులు 13మంది తమ ఓటును వేశారు గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎంఎల్సీ ఎన్నికలను ప్రధాన పార్టీలు టిడిపి, వైసిపిలు ప్రతి ష్టగా తీసుకుని తమ మద్దతు ధారుల ను ఓటింగ్ కేంద్రానికి రప్పించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సిఐ మన్సూరు దీదన్, ఎస్ఐలు శ్రీహర్ష, దాదాపీర్, ముగ్గురు ఏఎస్సైలు, 20 మందికి పైగా సిబ్బంది గట్టి బందోబస్తు చేపట్టారు. పోలింగ్ సరళిని ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్, ధర్మవరం ఇంచార్జ్ డిఎస్పీ హుస్సేన్ పీరా, ఆర్డీఓ తిప్పేనాయక్, బత్తలపల్లి తహశీల్దార్ యుగ్వేరిదేవి, డిప్యూటి తహశీల్దార్ హరిప్రసాద్‌లు పరిశీలించారు.

ప్రశాంత ఎన్నికలకు 1,500 మంది సిబ్బందితో బందోబస్తు..!

- అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి - ఉరవకొండ పట్టణంలో పోలింగ్ కేంద్రాల తనిఖీ - పోలింగ్ తీరుపై తహశీల్దార్, పోలీసు సిబ్బందితో ఆరా

పోలింగ్ తీరుపై స్థానిక తహశీల్దార్ సయ్య ద్ షాబుద్దీన్, ఇతర అధికారులతో ఆరా తీస్తున్న జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

జిల్లాలో 50 లోకేషన్లలోని 117 పోలింగ్ కేంద్రాల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా 1,500 మంది పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నామని అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి తెలిపారు. సోమవారం ఆయన ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లోని ఉపాధ్యాయ, పట్టభద్రుల 3 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ ఓటు వేయ డానికి క్యూలైన్లలో వేచివున్న ఓటర్లతో కాసేపు ముచ్చటించి వారి గుర్తింపు కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి స్పెషల్ పార్టీ పోలీసులతో డీఎస్పీ ర్యాంక్ అధికారుల పర్యవేక్షణలో బందోబస్తు కొనసాగుతోందన్నారు. విధుల్లో వున్న పోలీసులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకా శం కల్పించామని ఓటు వేసివచ్చి తిరిగి విధులు నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని మరి కొందరు పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకొంటున్నారన్నారు. ఎన్నికలపై ఎలాంటి పిర్యా దులు అంద లేదని అయితే కొందరు స్థానికంగా లేని వారు ఓట్లు వేస్తున్నారని మాత్రం పిర్యాదు వచ్చాయని అయితే ఓటరు లిస్టులో పేరున్నవారు ఎవరైనా ఓటు హక్కును వినియోగిం చుకోవచ్చన్నారు. ఎన్నికల కమీషన్ ఒక వ్యక్తికి ఓటు హక్కు కల్పించి, అభ్యంతరాలు తెలియజేయడానికి సమయమిచ్చి తుది జాబితాను విడుదల చేసిన తరువాత ఇప్పుడు తాము ఎవరినీ అడ్డుకో లేమ న్నారు. ఓటరు స్థానికంగా లేరని అభ్యంతరాల స్వీకరణ సమయంలోనే ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేసి ఉండాల్సిందని ఎస్పీ పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి

ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, మార్చి 13 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల వద్ద స్థానిక తేదేపా నాయకులతో కలిసి ఓటింగ్ సరళిని మాజీ మంత్రి ప రిటాల సునీత పరిశీలించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటువేసిన కందికుంట

ఓటు హక్కు వినియోగించుకుంటున్న కందికుంట

కదిరి,
మార్చి 13 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తన ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. పట్టభద్రులు, ఉపాధ్యాయులలో టిడిపి తరుపున నిలబడిన ఆయా అభ్యర్థులు సమస్యలను పరిష్కరించే విధంగా పని చేస్తారని, అట్టి వారికి ఓటు వేస్తే భవిష్యత్తులో ఉపాధ్యాయ, పట్టభద్రుల సమస్యలను తీర్చడానికి వెసులుబాటు కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

రానున్న ఎన్నికల్లో మరింత పట్టుదలతో పని చేద్దాం

- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

టిడిపి కార్యకర్తలతో బండారు శ్రావణిశ్రీ

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన భూమిరెడ్డి రాంగోపా ల్‌రెడ్డికొరకు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. సోమవారం ఆమె ఎమ్మె ల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. అనంతరం పత్రికా సమా వేశంలో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లోసైతం ప్రతి నాయకుడు, కార్యకర్త ఇదే ఉత్సా హంతో కలిసి పని చేసి నారా చంద్రబాబునాయుడుని మరోసారి ముఖ్య మంత్రిని చేసుకుందామని, రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ జెండాను ఎగు రువేద్దామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టీడీపీ నేతలు చితంబర దొర, చిదానంద నాయుడు, మారుతినాయుడు, గుర్రం లక్ష్మినారా యణ, వెంకటనారాయణ, జిసి.బాబు, చిన్న జలాలపరం సుధాకర్, రహంతుల్లా, అనిల్‌కుమార్, అక్బర్, బోయ సత్యనారాయణ, గోపాల్, నాయక్, పాపన్న, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

92.96 శాతం గురువులు..74.87 శాతం పట్టభద్రులు..!

- నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

పెద్దపప్పూరులో బారులుదీరిన పట్టభద్రుల ఓటర్లు

పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న పోలీసులు

యాడికిలో ఖాలీగా కనిపిస్తున్న ఉపాధ్యాయ ఓటర్ల కేంద్రం

తాడిపత్రి, మార్చి 13, ప్రభాతవార్తః అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతి ష్టాత్మకంగా భావించిన కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజ కవర్గ శాసనమండలి-2023 ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. తాడిపత్రి పట్టణం, తాడి పత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాల పరిధిలో మొత్తం 8,442 మంది పట్టభద్రులు, 753 మంది ఉపాధ్యాయులు ఓటుహక్కు కలిగి ఉన్నారు. గతంలో కంటే ఈ సారి పోలీసులు, అధికారులు కూడా ఎక్కువగా దృష్టి సారించాల్సి వచ్చింది. తాడిపత్రిలో అధికార పార్టీకి చెందిన ఓ ఏజెంట్ ఓటరు జాబితాను బయటికి తీసుకొనిపోవడంతో 15 నిమిషాలు పోలింగ్ నిలిపివేయాల్సి రావడం, యాడికిలో ఓ మాజీ ప్రజాప్ర తినిధి ఏజెంట్‌గా కూర్చోవడానికి వెళ్లడం, అతనిపై రౌడీషీట్ ఉందంటూ పోలీసులు అభ్యంతం తెలిపి బయటికి తీసుకొ నిరావడం, యాడికిలోని కోనరోడ్డులో అధికారులు ఏర్పాటు చేసిన సహాయక కేంద్రంలో సిబ్బంది విధులు వదిలిపెట్టి పోవడంతో ఓటర్లు ఇబ్బందులు పడుతూ ఆగ్రహం వ్యక్తం చేయడం వంటి సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ః **ఉపాధ్యాయ ఓటర్లూ భళా..!** నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, తాడిపత్రి పట్టణంతో సహా 753 మంది ఉపాధ్యాయ శాసనమండలి ఓటర్లు ండగా 700(92.96శాతం) మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటు విలువను సమాజానికి తెలియచెప్పారు. సామాజిక స్పృహో మరే కారణ మైనా కావచ్చు ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ 90 శాతానికి మించి ఓటర్లు తమ ఓటు హ క్కును వినినియోగించుకోవడం గమనార్హం. పెద్దవడుగూరులో 100 శాతం ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడం విశేషం. మధ్యాహ్నంలోపే వీరందరూ తమ ఓటుహక్కును విని యోగించుకున్నారు.

ః **2,120 మంది పట్టభద్రులు దూరం..!** నియోజకవర్గ వ్యాప్తంగా 2,120 మంది పట్ట భద్రుల ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగానికి దూరంగా ఉన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ విధుల్లో ఉన్నవారో, లేక ఆసక్తిలేనివారో పోలింగ్‌లో పాల్గొనక పోయి ఉండవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8,422 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా 6,322(74.87శాతం) మంది మాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు తమ ఓటుహక్కు వినియోగించు కోవడానికి గంటల తరపడి వరుసలో నిల్చొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో సీఐలు చిన్నపెద్దయ్య, రామకృష్ణ, ఆనందరావు, ఎస్సైలు ధరణిబాబు, గౌస్‌మహమ్మద్, గురుప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఖాజాహుసేన్ లు బందోబస్తు నిర్వహించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి →

శింగనమల, మార్చి 13 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామల్లో ప్రచారం చేయడంతోపాటు పోలింగ్ బూత్ వరకు ఓటర్లను తెచ్చే వరకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్రప్రభు త్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త చేసిన కృషి అభినందనీయమని, మీరు పడ్డ కష్ట ప్రతిఫలమే నియోజకవర్గంలో 77 శాతం పోలింగ్ నమోదైందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇదే ఉత్సాహంతో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మన మంతా కలిసి కట్టుగా పని చేసి అత్యధిక మెజార్టీతో మన శింగనమల నియోజకవర్గాన్ని జగనన్నకు బహుమతిగా ఇస్తామని ఆశి స్తూ మీ ప్రేమాభిమానాలు పార్టీ మీద, నామీద ఎల్లప్పుడూ ఉండాలని వారు తెలిపారు.

జిల్లాలో ప్రశాంతంగా శాసన మండలి ఎన్నికలు

- శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ఓటు హక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రులు

శ్రీసత్యసాయిజిల్లా,మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లాలో పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలు 2023ను సోమవారం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. ఉదయం 08 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు పట్టభద్రుల కొరకు 54 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొరకు 32 పోలింగ్ కేంద్రాలు మొత్తం 86 పోలింగ్ కేంద్రాలలో సజావుగా, సాఫీగా ఎన్నికలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఇందు కోసం అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోవడం జరిగిందని, అధికారులు, సిబ్బంది ఓటర్లకు అవసరమైన అన్నిరకాల వసతి సౌకర్యాలు కల్పించడంతో పోలింగ్ ప్రక్రియ సాఫీగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ముగిసిందన్నారు. ఈ సందర్భంగా పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బంది, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన ఎ న్నికల అధికారులు, సిబ్బందిని, మండల, డివిజినల్, జిల్లాస్థాయి ఎన్నికల సిబ్బందికి నోడల్ అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. ఎన్నికలు విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడి పని చేశారని, పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల కౌంటింగ్ కూడా విజయవంతంగా అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.

ఘనంగా ముగిసిన హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి ఉరుసు

- ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన జడ్జి, ఎమ్మెల్యే

సయ్యద్ షా మస్తాన్‌వలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న జడ్జి రాకేష్

ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, మార్చి 13, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులో కొలువై ఉన్న హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి ఉరుసు మహోత్సవం సోమ వారం వైభవంగాముగిశాయి. ఈ సందర్భగా పుట్టపర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె.రాకేష్, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలు వేరు వేరుగా స్వామి వారికి ప్రత్యేక చాదర్ గలఫ్‌ను సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ మేనేజర్ అతావుర్‌రహిమాన్ ఆధ్వర్యంలో వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ ఉరుసు మహోత్సవాలు సామవారం రాత్రి నిర్వహించిన జియారత్ మహోత్సవంతో ముగిశాయి.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు

ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పద్మావతి, సాంబ శివారెడ్డి

బుక్కరాయసముద్రం,
మార్చి 13 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో జరుగు చున్న,పశ్చిమ రాలసీమ పట్టుభద్రుల (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో భాగంగా సోమవారం శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.

లోకేష్ విడిదికి స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి పల్లె

కార్యకర్తలతో మాట్లాడుతున్న పల్లె

ఓబుళదేవరచెరువు,
మార్చి 13, ప్రభాతవార్త : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర పుట్టపర్తి నియో జకవర్గం ఓడీచెరువు మండలం లో పర్యటిస్తాడు. ఇందులో భాగంగా సోమవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలో కేష్ బహిరంగ సభ, బస చేసే స్థలాలను ఆయనతో పాటు మండల టిడిపి నాయకులు పరి శీలించారు. ఈ సందర్భం గా ఎస్‌బిఐ వద్ద నున్న మైదానం, వడ్డివారిపల్లి సమీపంలోని మైదానం తది తర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియో జకవర్గంలో లోకేష్ అడుగుపెట్టే పులగంపల్లి గ్రామం వద్ద భారీ స్థాయిలో ఘన స్వాగత ఏర్పాట్లు పల్లె ఇప్పటికే చేశారు. ప్రధానంగా ఓడీచెరువు, అమ డగూరు, నల్లమాడ మండలాల్లోని సమస్యలు, రైతులు, మహిళలతో ముఖా ముఖి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పల్లె పిలుపు నిచ్చారు.

కదిరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 76.47 శాతం పోలింగ్

బాలికల పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రులు

కదిరి, మార్చి 13 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా పట్టభద్రుల ఎన్నికల్లో 76.47 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్డిఓ రాఘవేంద్ర, కదిరి డిఎస్పీ భవ్య కిషోర్‌లు తెలిపారు. ఇందులో భాగంగా మొత్తం పట్టభద్రుల ఓట్లు 8405 మంది ఉండగా, 6427 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 4,468 ఓట్లు వేయగా, మహిళలు 1959 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

బాలికల పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రులు

తనకల్లు, మార్చి 13, ప్రభాతవార్త:

మండలంలో పోలింగ్ కేంద్రాలను కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా ఉండకూడదని ప్రశాంతంగా జరపాలని ఎలాంటి సమస్యకు దారి తీయకూడదని వారు హెచ్చరించారు. పట్టభద్రులు 693 ఓట్లు ఉండగా 547 ఓట్లు పోల్ అయినట్లు ఒకటి చాలెంజ్ ఓటు జరగడం జరిగింది. అంతేకాకుండా టీచర్స్ 29 ఓట్లు ఉండగా 26 ఓట్లు పోల్ అయినట్లు వారు తెలిపారు.